తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

మంగళవారం 27 జనవరి 2026 | పేజీలు : 8

Follow :




## రాజ్యాంగ మే మన బలం

# ప్రజాస్వామ్యమే మన బాధ్యత

### ❑ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, జనవరి 26 (జనంసాక్షి)**

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటుకల దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,బండారు రవివర్ధన్ ,సురుపంగా శివలింగం,ఇటుకల దేవేందర్ మాదిగ బాణోత్ భాస్కర్ నాయక్,పడిగల ప్రదీప్, మెడి కొటేష్, సురుపంగా సుభాష్, దొడ్డి యాదగిరి,కనుకుంట్ల కొటేష్ ,అందే సాయి ,గూడెంకి ప్రమోద్ ,ఇటుకల మహేందర్,నల్ల కృష్ణ ,ఎండీ కరీం,కోళ్ల సుధాకర్, నగరం శంకర్, ఇంజ మహేష్, మంచాల లింగం, తదితరులు పాల్గొన్నారు.





భారతదేశ ప్రజల గుండెచప్పుడు

# రాజ్యాంగం

### జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి, మహమ్మద్ గౌస్ పాషా

**తుంగతుర్తి జనవరి 26 (జనంసాక్షి)**

భారత రాజ్యాంగం దేశానికి గుండెకాయ లాంటిదని ఇది ప్రజాస్వామ్యానికి పౌరుల హక్కులకు దేశ సమగ్రతకు మూలాధారం లాంటిదని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు, సోమవారం కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు, దేశ స్వాతంత్రం కోసం ఎందరో తమ ప్రాణ లను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని వారు సాధించిన స్వాతంత్రం కోసం వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పలాలను అనుభవిస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలి అని అన్నారు, రాజకీయ వ్యవస్థ, న్యాయవ్యవస్థతోపాటు పోలీసు, ప్రెస్ నిజాయితీగా పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, గణతంత్ర దినోత్సవ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించామని ఈ పోటీల్లో గెలుపొందిన జడ్జి టీంకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పర్వీన్, సెక్రటరీ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు కుమారస్వామి, సత్యనారాయణ, హరిచరణ్, రాజా రామ్, చంద్రమౌళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# నాంపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగరేసిన :ఎం ఆర్ వో దేవ సింగ్

**నాంపల్లి మండలం(జనంసాక్షి)**

ఈ రోజు భారత దేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థలో ,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే నాంపల్లి మండల 33 గ్రామ పంచాయతీ కార్యాలయలో,విద్య సంస్థలు,అంగన్వాడీ సెంటర్ లో మూడు రంగుల జెండాని ఎగురవేసి విద్యార్థులకి , ప్రజలకి గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతని వివరించారు. నాంపల్లి మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ఎం ఆర్ వో దేవసింగ్ మూడు రంగుల జాతీయ పతాకని ఎగురవేసి నాంపల్లి మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.




## జిల్లా ఉత్తమ ఆర్డిఓగా రమణారెడ్డి

దేవరకొండ రాజస్వ మండల అధికారి (ఆర్డిఓ) ఎస్.రమణారెడ్డి సోమవారం జిల్లా ఉత్తమ ఆర్డిఓగా అవార్డు అందుకున్నారు. నిరంతరం నిష్పక్షపాతంగా పాలన అందిస్తూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల మన్ననలు పొందిన ఆర్డిఓ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పి శరత్ చంద్ర పవర్, జేసి శ్రీనివాస్లా చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఆర్డిఓ అవార్డు స్వీకరించారు. ఉత్తమ అవార్డు పొందడంతో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు, ఆర్డీవో కి అభినందనలు తెలిపారు. ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, తన సేవలను గుర్తించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి , దేవరకొండ

# ఉచిత వైద్య శిభిరం ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి

## భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జనవరి 26(జనంసాక్షి)**
భువనగిరి పట్టణం లోని స్థానిక హౌసింగ్ బోర్డు కలని లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి బిక్షపతి నరేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అని తెలిపారు. ఈ శిభిరం లో కంటి సమస్య లో దంత సమస్య ఆరోగ్య సమస్య ల తో బాధ పడుతున్న ప్రజలు ఉచిత వైద్యం మరియు మందులు, ఉచిత కండ్ల అద్దాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ పోత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగేళ్లపల్లి రవి కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ఆమనాథ్, ఈరాపాక నర్సింహా, కౌసర్ తదితరులు పాల్గున్నారు.



## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**నూతనకల్ జనవరి 26( జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, ఎంఈఓ రాములు నాయక్, ఎంపీవో శశికళ, రెవిన్యూ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**○పల్లె నుండి మున్సిపాలిటీ వరకు మిన్నంటిన దేశభక్తి..**
**○జనవరి 26 భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక ఘట్టం**
**○సర్వసత్తాక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన రోజు ఇదే..**

**చండూరు జనవరి 26 (జనంసాక్షి)**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నల్లగొండ జిల్లా చండూరు మండలంలో గ్రామ, గ్రామాలలో చండూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గల గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో గల స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీ.వో శ్రీదేవి, పురపాలక కార్యాలయంలో కమిషనర్ ఎల్. మల్లేశం,పోలీస్ స్టేషన్లో ఏ.ఎస్.ఐ సట్టు వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పి.డి.ఓ బండారు యాదగిరి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎం.ఈ.ఓ ఊట్కూరి సుధాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్.ఎం కోటీశ్వర్ రెడ్డి, మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో, ఉద్యోగ, కుల, కార్మిక, కర్షక సంఘాల కార్యాలయాలలో,ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ముందు, వాణిజ్య సముదాయాల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిధిలోని చామలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు జాతీయ జెండాను ఎగురవేశారు. రైతు సేవ సహకార సంఘం వద్ద సెక్రెటరీ పి. అమరేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద భీమనపల్లి శేఖర్ గౌడ్, బి.జె.పి పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. బి.జె.పి పార్టీ కార్యక్రమంలో ఓ.బిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, తిరందాసు శ్రీను, కర్నాటి శ్రీను, పేర్ల గణేష్, బిజిలి యాదయ్య పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, యువమోర్చ నాయకులు గండు శ్రీకాంత్, మన్నెం ప్రవీణ్, బొబ్బిలి శివ,తలారి మల్లికార్జున్ బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, గన్నవరం నాగరాజు, తడకంటి రాజు, జిట్టగోని రాము, ధోటి నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కలిమికొండ పారిజాత-జనార్దన్, మాజీ పట్టణ మాజీ పట్టణ అధ్యక్షులు పున్న ధర్మేందర్, పన్నాల లింగయ్య, భూతరాజు వేణు, కారింగు పల్లవి, కొన్రెడ్డి యాదయ్య, మంచుకొండ సంజయ్, బోడ వెంకటేశం, ఐతరాజు మల్లేష్, మారయ్య, బ్రాహ్మమ్, బెల్లంకొండ శేఖర్, బొమ్మరగోని వెంకటేష్, మాస కృష్ణ, ఇరిగి వెంకటేషం, ఇరిగి శంకర్, వెంకటేశం, చొప్పరి లింగయ్య, బోడ యాదయ్య, మొగుదాల దశరథ, చెనగాని కిరణ్, జావీద్, బొమ్మగాని కిరణ్, కారింగు రవి, రవిరాల రాజేందర్, మేడిపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, తేలుకుంట్ల చంద్రశేఖర్, టి. జానయ్య, ఇరిగి రామన్న, ఇరిగి రామకృష్ణ, సామ యాదవరెడ్డి, చొప్పరి దశరథ, జగదీష్, కల్లెం సైదులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేశారు. "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పది. ఇది కుల, మత, పేద, ధనిక తేడా లేకుండా అందరికీ సమాన హక్కులను కల్పించింది. భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన రోజు ఇదే" అని గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, మిఠాయిలు పంచుకున్నారు.











# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు ఆవిష్కరించారు. పబ్లిక్ క్లబ్ లో జాతీయ పతాకాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ఆవిష్కరించారు.వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని సంఘ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి రవీందర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ.అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహదేవ్,సింగిరికొండ రవీందర్,పెండెం చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి,రాచర్ల కమలాకర్,కర్నాటి సురేందర్, కక్కిరేని చంద్రశేఖర్, ఎలిమినేటి అభినయ్,వేణుగోపాల్, పాండురంగాచారి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**
కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ భవన్ లో జాతీయ పతాకాన్ని సంఘ అధ్యక్షులు వెన్న రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వం,కుక్కడపు జానకి రాములు, పోతుగంటి వెంకన్న, వీరవెల్లి రామ్మూర్తి,వెంపటి రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో..**
సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ.అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆ సంఘ కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మార్కండేయ పద్మశాలి సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి భిక్షం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణ మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషి ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. 1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి, మన దేశం పూర్తి స్థాయి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పద్మశాలి సంఘం నాయకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట వీరయ్య, మిట్టకోల కోటయ్య, కలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వరకాల శ్రీనివాస్, మిట్టకోల రవి, మిట్టకోల ఉపేందర్, గంజి రవి, దేవరశెట్టి ప్రభాకర్, గంజి సైదేష్, కేతం వెంకటేశ్వర్లు, కేతం రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మణుగూరు, జనవరి 26 (జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(ఇందిరమ్మ భవనం) నందు ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం ఆలపించడంతో కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. పతాకావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ముందుగా పినపాక నియోజకవర్గం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశించిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ సామాజిక సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయంతో కూడిన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , సర్పంచులు ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ,మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , దొబ్బల వెంకటప్పయ్య , 12 టైర్ యూనియన్ సెక్రటరీలు సురేందర్ రెడ్డి , కాటబోయిన నాగేశ్వరావు గారు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు, పోలమూరి రాజు గారు, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం , కురం రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా శ్రీ భద్రావతి భావనాబుుషి స్వామి కళ్యాణోత్సవం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష గాయత్రీ మహా యజ్ఞం, శ్రీ భద్రావతి భావనాబుుషి స్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష గాయత్రీ మహా యజ్ఞం, శ్రీ చక్రపూజ, శ్రీ భ్రమరాంబ దేవి సహస్రనామ కుంకుమార్చన, శ్రీ శివపంచాయతన యజ్ఞము, శ్రీ భద్రావతి భావనాబుుషి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందు కూచిపూడి నృత్య కళా ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు డాక్టర్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్టా చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రామచంద్రం, అటిపాముల నగేష్, బడుగు బాలమణి, పొట్టబత్తిని శిరీష పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**దేవరకొండ, జనవరి 26 (జనంసాక్షి):** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా దేవరకొండ పట్టణంలోని మదర్స మిస్బ ఉల్ ఉలుమ్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్స మిస్బ ఉల్ ఉలుమ్ లో మదర్స నాజిమ్ మౌలానా సాదిక్ అలీ హుస్సేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం విభిన్న వర్గాల జాతులు కలిగిన గొప్ప ప్రజాస్వామ్య దేశం అని పేర్కొన్నారు. గంగా జమున తహ్ జీబ్ లాగా అందరూ కలిసిమెలిసి జీవించే గొప్ప లౌకిక దేశం అని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా కుల మత ప్రాంత జాతి బేదం లేకుండా అందరినీ తన ఒడిని చేర్చుకునే మహోన్నత దేశం భారతదేశం అన్నారు ఈ సందర్భంగా దేశం కోసం త్యాగం చేసిన వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ రాహత్ అలి, యండి యునూస్, మహ్మద్ ఇలియాస్ పటేల్, సయ్యద్ మాజీద్ మౌలానా, మహ్మద్ హబీబొద్దీన్, తౌసిఫ్ మౌలానా, యండి మునీర్, యండి ముజీబ్, షబ్బీర్, సులేమాన్, ఉల్లా, పాల్గొన్నారు.



పి.ఏ.పల్లి తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు..



ఏ.పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



పి.ఏ.పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అక్షిత, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



పి.ఏ.పల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



పి.ఏ.పల్లి వెటర్నరీ ఆసుపత్రిలో

# కల్లూరులోఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కల్లూరు జనవరి 26(జనంసాక్షి) :**కల్లూరు మండలంలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు , సర్పంచులు ,ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, మువ్వన్నెలజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారతదేశ 77 వగణతంత్రదినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.77వ భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కల్లూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి ,కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై దుద్దుకూరి హరిత, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ మహేంద్ర బాబు,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ , మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ నివేదిత రైతు వేదిక కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులు ,పశు వైద్య శాల ఆవరణలో డాక్టర్ మమత, బీసీ బాలుర వసతిగృహంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో సంక్షేమ అధికారులు, ఐసిడిఎస్ కార్యాలయం లో .సి డి పి ఓ నిర్మల జ్యోతి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్టార్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ పి కనకదుర్గ , ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్, జాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఆయా పంచాయతీల సర్పంచులు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.మండలంలోని పలు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, యాజమాన్యాల ఆధ్వర్యంలోజాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో 600 అడుగుల జాతీయ పతాకంతో హైవే ప్రధాన రహదారిపై విద్యార్థులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు.పలు ప్రధాన కూడళ్లలో కార్మిక సంఘాలు ,ఆటో యూనియన్ ల ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. .77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో., కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, మున్సిపాలిటీ కమిషనర్ రామ దుర్గారెడ్డి,కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు,, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు , మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు. భాగం ప్రభాకర్ చౌదరి, ఆలకుంట నరసింహారావు, తల్లపురెడ్డి అనిమిరెడ్డి, బొల్లం రామారావు, రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హబీబ్, బీరవెల్లి మాధవ్, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, బొల్లం శంకర్ గౌడ్, నోటి కృష్ణారెడ్డి, పసుపులేటి శ్రీను, తోట సుబ్బారావు, యాసా శ్రీకాంత్, పొన్నూరు వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన శ్రీనివాసరావు రామ నరసింహారావు, రాజబోయిన శీను, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్ , ఎస్కే రహమత్, ఇబ్రహీం,, కుంచాల వీరయ్య,పలువురు పుర ప్రముఖులు, తెలంగాణ గ్రామర్ స్కూల్ చైర్మన్ క్రీసెంట్ ఫార్మా కంపెనీ అధినేత ఎస్.కె జానీ మియా, వైస్ చైర్మన్ పసుమర్తి చందర్రావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఎండి అయూబ్, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు , పలువురు సర్పంచులు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.



**స్థానిక బస్ డిపో రోడ్డు నందుగల టైనీ టాట్స్ స్కూల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.**

# మెరిసిన త్రీవర్ణం

**దేవరకొండ, జనవరి 26** (జనంసాక్షి): దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ,బంజారా మ్యాక్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం మహిళల సమక్షంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిదిగా పౌండర్ డా. రామయ్య,ప్రమీల, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్.బాషా చౌహన్ పాల్గొని జాతీయ పతక ఆవిష్కరణ గావించి మహిళలందరూ సంబరాలలో పాల్గొన్నారు



.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ స్వర్ణలత మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారివెంట ఎంపిఓ సుధీర్ కుమార్, వినోద్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నమ్మకమైన సేవలతోనే వ్యాపారం అభివృద్ధి



**సూర్యాపేట (జనంసాక్షి):** నమ్మకమైన సేవలతోనే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల గండూరి బ్రదర్స్ వద్ద భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వస్త్ర వ్యాపా రంలో తమకంటూ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం గండూరి శంకర్ 72వ పుట్టినరోజు, గండూరి బ్రదర్స్ 23వ వార్షికో త్సవం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వస్త్ర వ్యాపా రంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపుతో నమ్మకమైన సేవలను అంది స్తూ వినియోగదారుల మన్ననలు పొందటం అభినందనీయం అన్నారు .ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు,

పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, ప్రధాన కార్యదర్శి సింగరికొండ ప్రదీప్, గుంటి మధుసూదన్,పాపని యాదగిరిపలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వస్త్ర వ్యాపా రంలో తమకంటూ ,కర్నాటి సురేందర్, యలగందుల సుదర్శన్, దూలం నగేష్, భానుపురి చిట్ ఫండ్స్ ఎండి బచ్చు శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.**



**77వ గణతంత్ర వేడుకలను మధిర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.**



**హుజూర్ నగర్ మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 16**



**మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న సర్పంచ్ సువర్ణ.18**

# మున్సిపాలిటీలో బీ.జే.పీని గెలిపిస్తే.. గ్యాస్ కష్టాలు తీరుస్తాం...!

## మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మునుగోడు ఇంచార్జ్ గంగడి మనోహర్ రెడ్డి హామీ

**చండూరు జనవరి 26 (జనంసాక్షి):** చండూరు మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ (బీ.జే.పీ) అభ్యర్థులను గెలిపిస్తే... పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ ఏజెన్సీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని బీ.జే.పీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గంగడి మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చండూరులో పోటీ చేసే బీజేపీ అభ్యర్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఇబ్బందులే ప్రధాన అజెండా చండూరు మున్సిపాలిటీ పరిధిలో గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్యాస్ రీఫిల్లింగ్ కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోందని మనోహర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, చండూరు ప్రజలు బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే... ఇక్కడికి గ్యాస్ ఏజెన్సీని తీసుకువచ్చే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యూహాలు, ప్రచార తీరుతెన్నులపై నాయకులు చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర ఇంచార్జ్ ధనంజయ, జిల్లా కన్వీనర్ బొబ్బిలి మనోహర్ రెడ్డి,



కో-కన్వీనర్ తడకమల్ల శ్రీధర్ హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి: కోమటి వీరేశం పార్టీ పట్టణ అధ్యక్షులు: పందుల సత్యం గౌడ్ కౌన్సిల్ సభ్యులు మరియు అభ్యర్థులు: భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, బిజిలి యాదయ్య. పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్. పార్టీ నాయకులు కోమటి ఓంకారం, చనగోని శేఖర్, దోటి కిరణ్, మన్యం ప్రవీణ్, బొబ్బిలి శివ, భూతరాజు వేణు, పున్న అరుణోదయ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిలు నావత్ సాయి ప్రసాద్



**నూతనకల్ జనవరి 26 (జనంసాక్షి):** 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖలో గత ఎనిమిది సంవత్సరముల నుండి చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారి గా తాళ్ల సింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి లునావత్ సాయి ప్రసాద్ కు అవార్డు లభించి. ఈ పురస్కారం నీ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ, జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా జిల్లా స్థాయి లో ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా అవార్డు అందుకోవడం జరిగింది . ఈ సందర్భంగా నూతనకల్ మండలలోని వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు,రైతులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం



**మేళ్లచెరువు (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయానికి కొత్తగా పాలకవర్గం ఏర్పడింది. సోమవారం మొత్తం 14 మంది సభ్యులతో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబిరెడ్డి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్లి లచ్చయ్యను ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా, సభ్యులుగా వరగాని నాగరాజు,బీసం రామ సైదులు, ముడెం శ్రీనివాసరెడ్డి,బారెడ్డి వెంకట్ రెడ్డి, ముడెం అంజిరెడ్డి, మక్క ఎలమంద, కందుల రాజారావు, చిన్నపంగు దేవమని, భూక్య లక్ష్మ నాయక్,బుస్సా రామారావు, వేముల వెంకట నారాయణ,సంగెపు రామకృష్ణ,బేతా రవీందర్ రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బుడమర్లపల్లి గ్రామంలో

# పొడవైనమువ్వన్నెల జెండా ప్రదర్శన



**కనగల్లు, జనవరి 26 (జనంసాక్షి):** మండలంలోని బుడమర్లపల్లి గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పొడవైన మువ్వన్నెల జెండా ను గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ ప్రజలు ఐక్యతతో నిలిచి గ్రామ పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించగా ప్రజలు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా తిలకించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఉన్న విద్యార్థులు సభలో ఆకర్షణగా నిలిచారు .దేశానికి భారతదేశం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలా పాలన చేయాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగం రూపొందించి దానిని అమలులోకి తీసుకువచ్చి చట్టబద్ధత కల్పించిన రోజే జనవరి 26 అని పోలే ఎల్లేష్ వివరించారు. అనంతరం విద్యలో, క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్. పాఠశాల హెచ్ఎం రవీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఉప సర్పంచ్ కందుల రమేష్, సభ్యులు కందుల ప్రవీణ్, అనుముల సంధ్య, లింగంపల్లి నగేష్, కందుల శిరీష, సంతోష, వినోద్, చెదురుపల్లి సైదులు, సత్తయ్య, కందుల మారయ్య, సైదులు శివకుమార్ , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మునుగోడు జనవరి 26 (జనంసాక్షి):** మునుగోడు మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# భోది ధర్మ యోగ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలో భోది ధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మి హాస్పిటల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సీత భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఈపూరి ముత్యాలు, కోశాధికారి వనం దశరథ, సహాయ కోశాధికారి సీత కృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకురాలు కొయ్యడా సంధ్య కాశీనాథ్, ఉపాధ్యక్షులు కొయ్యడా లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, యోగ ఆర్గనైజర్ బావండ్ల రాజు, వీడేం రామనాథం, కేమా విష్ణు, దోర్నాల బాలరత్నం, సిరిమల్ల పరమేష్, కొంగరి ప్రకాష్, జినుకాల యాదగిరి, దోర్నాల బాలరాజు, సిలువేరు బాలనర్సింహా, సంగం చంద్రయ్య, బిట్ల చంద్రశేఖర్, వనం వెంకటేష్, ముసునూరి యాదగిరి, వీడేం విష్ణు, అభిషేక్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 26(జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణ, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాను సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ అంజన్ రెడ్డి, పోలీసు స్టేషన్ లో ఎస్సై భాస్కర్ రెడ గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయా జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



# ప్రశాంశ పత్రం అందుకున్న ఎస్ఐ రాజీవ్ రెడ్డి



**కనగల్లు, జనవరి 26 (జనంసాక్షి):** ఉద్యోగవీధి నిర్వహణలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు గ్రామీణ ప్రజలకు తమసేవలను అందజేస్తున్నం దుకు గాను 77వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సై రాజీవ్ రెడ్డికి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్రపవారుల మీదుగా ప్రశాంశ పత్రాన్ని అందజేసి అభినందించారు.

# గణతంత్రం అంటే హక్కులతో పాటు బాధ్యతలు కూడా

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు




**భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** గణతంత్రం అంటే కేవలం హక్కులే కాకుండా ప్రతి పౌరుడికి బాధ్యత కూడా ఉంటుందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. వేడుకల సందర్భంగా త్రివర్ణ పతాకావిష్కరణ, తిరంగా ర్యాలీ, మార్చ్‌పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో భాగంగా పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజలకు తీరనున్న కష్టాలు**



**తుంగతుర్తి జనవరి 26 (జనంసాక్షి) :** స్వచ్ఛభారత్‌లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి సోమవారం స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్ లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వివిధ పనుల నిమిత్తం ముఖ్యంగా ప్రతివారం నిర్వహించే వారాం తపు సంతకు తుంగతుర్తి పట్టణానికి వచ్చేవారు టాయిలెట్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రధాని మోడీ గారి స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్ నిర్మాణం చేపడుతు న్నాం అని అన్నారు, త్వరితగతిన టాయిలెట్ నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సంకినేని రవీందర్రావు గారు ఉపసర్పంచ్ శ్రీను గారు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందజేత

**మండల వైద్యాధికారి : డాక్టర్ వేణుగోపాల్ నాయక్**



**హుజూర్‌నగర్ రూరల్, జనవరి 26 (జనంసాక్షి):** హుజూర్ నగర్ మండల పరిధిలో గల లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఇందిరాల రామకృష్ణకు 77 వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన అందిస్తున్న సేవల ను గుర్తించి సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారా న్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కేంద్రాల అమలులోను డెంగ్యూ, టీబి, లెప్రసీ, పాఠశాల, ఆరోగ్య విద్య కార్యక్రమాల్లోనూ రామకృష్ణ సేవలు ప్రశంసిం చదగినవన్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ , పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయం బ్రహ్మోత్సవాలకు సహకారం అందిస్తా

**ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి**

**కొండమల్లేపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో సోమరాజుగూడ అంతంపేట గ్రామంలో జరగబోయే సోమేశ్వరాలయ బ్రహ్మోత్సవాలకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం సోమేశ్వరాలయ దేవాల యానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గార్లపాటి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి రామిరెడ్డి, దేవాలయ చైర్మన్ మాదుగుల నవీన్, రాచమల్ల వెంకట్ రెడ్డి, పూసపాటి శంకరప్ప, భుజంగం, వీరమల్ల రాజు, పల్లె యాదయ్య, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## భారత ప్రజాస్వామ్యం చాలా గొప్పది

**కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్**



**కొండమల్లేపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** భారతదేశ నిర్మాణంలో భారత రాజ్యా ంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన అసమాన కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం ప్రజాస్వామ్యంపై అంబేద్కర్ ఆలోచనలు ఇప్పటి తరాలకు, ప్రభుత్వాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. సోమవారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రశాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, ఐశ్వర్య రెడ్డి, దయాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, జిపిఓలు మల్లయ్య, అనిల్, అయోధ్య, అనిత, నాగలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్స్ మహేష్, రికార్డ్ అసిస్టెంట్ నరసింహ పాల్గొన్నారు.

## సర్పంచ్ పందుల వెంకటయ్య అధ్యక్షతన పాలకవర్గంతో సాధారణ సమావేశం



**కొండమల్లేపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ పందుల వెంకటయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం మొదటి సాధారణ సమావేశం పంచాయతీ కార్యదర్శి పి. సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ చిన్న అడిశర్లపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని గ్రామ ప్రజలందరూ సహకరించాలన్నారు. ప్రధాన రహదారులు, సీసీ రోడ్లు, జనావాస ప్రాంతాలలో చెత్తాచెదారం వ్యర్థాలు పడేయకుండా గ్రామ పంచాయతీ పారిశుధ్య ట్రాక్టర్ లోనే చెత్తను పడేయాలన్నారు. అతి త్వరలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీస్సులతో గ్రామానికి మరింత నిధులు తీసుకొచ్చి గ్రామంలో కావలసిన అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతానన్నారు. మొదటి సాధారణ సమావేశం నిర్వహించి పంచాయతీ సెక్రటరీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిం చడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా నిజాయితీగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం జ్యోతి, వార్డు సభ్యులు భూతరాజ్ లక్ష్మయ్య, కూర దేవేందర్, సత్యనారాయణ రెడ్డి, వెంకటమ్మ, సురేష్, సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కూర సాలయ్య, రావుల వెంకటయ్య, పిల్లి శ్రీను, గుండాల గిరి, రావుల సైదులు, మూడవత్ పాండు, మూడవత్ శంకర్, మూడవత్ వెంకటేశ్వర్లు,గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మదినిండా మువ్వన్నెల జెండా



దేవరకొండ పట్టణంలో సోమవారం గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వాణిజ్య సముదాయాలు, పార్టీ ఆఫీసుల వద్ద, వివిధ సంఘాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. జాతీయ గీత లాపనలు దేశభక్తిని ఇనుమడింపజేశాయి. సాంస్కృతిక ప్రదర్శనలతో, విన్యాసాలతో పట్టణం అంతట సందడి నెలకొంది.

## భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది

**చింతకుంట్ల సర్పంచ్ కావటి వెంకటేష్**



**కొండమల్లేపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కావటి వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాల్సిన అవస రం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. భారత రాజ్యాం గం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీ యుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీ యుడికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, హరికృష్ణ, వెంకులు, నారయ్య, వెంకటయ్య, యాదగిరి, వినోద్, రాము, శ్రీరాములు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హాలియా, జనవరి 26 (జనంసాక్షి):** అనుముల మండలంలో గణతంత్ర వేడుకలు సోమ వారం వివిధ గ్రామాల్లో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని హాలియాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ రఘు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, హాలియా పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంచుకొండ ప్రభాకర్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు శ్రీనివాసులు (కొత్త మాస్ ట్రేడర్స్), కొత్త మాస్ కృష్ణమూర్తి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకు వెంకటేశ్వర్లు తగా జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చింతల చంద్ర రెడ్డి, మజాహర్ మైనుద్దీన్, పోదిలి కృష్ణ, ఆర్యవైశ్య గౌరవ సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి వాసు, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య, యాద ఈదయ్య, సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గణతంత్రం దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన ముత్తవరపు రాజశేఖర్.**

**బూర్గంపహాడ్ జనవరి 26 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవమనగా భారత రాజ్యాంగం నిర్మించుకున్న రోజు అని, రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, 299 మంది సభ్యుల తో రూపొందించగా.. 284 మంది సభ్యులు సంతాకాలు చేసారని, అమలులోకి వచ్చింది మాత్రం 1950 జనవరి 26 న అని, రాజ్యాంగం వలన మన చట్టాలను, హక్కుల ను మనం సాదించుకున్నాము అని, ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వ్యవహరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రబంధ కార్యకారిణి సభ్యులు వై వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొదిల పుల్లయ్య, సహకార్యదర్శి ఓరుగంటి సురేష్ కుమార్, జిల్లా ప్రచారక్ వెంకటేశ్వర్లు, గురుకుల పాఠశాల లెక్చరర్ ప్రవీణ్, ఆవాస ప్రముఖులు రాంబాబు, ఆచార్య బృందం, విద్యార్థి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

**దివ్య ఘట్టాన్ని వీక్షించేందుకు పోటెత్తిన భక్తులు**

**భక్తుల నినాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**భక్తులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (జనంసాక్షి):** వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల నడుమ భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తితో మార్మోగింది. 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిఒచగా, ఈ దివ్య ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శివపంచాయతన యజ్ఞం, రుద్రాభిషేకం, శ్రీ మార్కండేశ్వర స్వామి అష్టోత్తర శతనామావళి పూజ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. కళ్యాణోత్సవానికి ముందు ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి కళ్యాణాన్ని తిలకిఒచేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్టా చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రామచంద్రం, అటిపాముల నగేష్, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఎం.పీ.డీవోగా చండూరు అధికారి బి.యాదగిరి

**గ్రామీణాభివృద్ధిలో విశేష సేవలు**



**చండూరు జనవరి 26 (జనంసాక్షి):** గ్రామీణాభివృద్ధిలో విశేషమైన సేవలు అందించినందుకు గాను చండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి. యాదగిరి జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా యాదగిరి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. చండూరు మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనుల వేగవంతం, సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవ, మరియు పరిపాలనా దక్షతను గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా స్థాయి గుర్తింపు లభిం చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెం చిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేస్తానని తెలిపారు. తన విధి నిర్వహణలో సహకరించిన తోటి సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. ఈ మేరకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

**సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్**



**నూతనకల్ జనవరి 26(జనంసాక్షి):** నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని తీర్మానమును మాచినపల్లి గ్రామ పంచాయతీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టి పీసీసీ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పేరును కొనసాగించాలని అట్టిపేరును మార్పు చేయకూడదని అలాగే కూలీలకు 150 రోజులు కరువు పని దినాలు కలిపించాలని కోరుతూ మాచనపల్లి గ్రామపంచాయతీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది అని అన్నారు సహకరించిన సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్, ఉప సర్పంచ్ బొల్క కొమరయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి ఉమేష్ , వార్డు మెంబర్ల కు ధన్యవాదాలు తెలిపారు.

# సులానగర్ సర్పంచ్, ఉపసర్పంచులను సన్మానించిన ఉపాధ్యాయుల బృందం

**టేకులపల్లి, జనవరి 26(జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సులానగర్ జిల్లా పరిషత్తు పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ గుగులోతు లక్ష్మా నాయక్, ఉండేటి చెన్నయ్యలను పాఠశాల ఉపాధ్యాయుల బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలైన విద్యార్థులకు వారి చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.



# ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శికి గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి సన్మానం



**భువనగిరి రూరల్, జనవరి 26(జనంసాక్షి):** భువనగిరి మండలం పచ్చర్ల బోడు ర్ తండా పంచాయతీ కార్యదర్శి కి ఉత్తమ సేవ అవార్డు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ జోతి నర్సింహా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మీ సేవలు గ్రామం పై ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నరేష్ నాయక్, వార్డు నెంబర్ రజిత, సరూప, లచ్చి రామ్, శంకర్, గ్రామ ప్రజలు పాల్గున్నారు.

# చండూరు ఆర్డీ.ఓకు 'ఉత్తమ' పురస్కారం

**ఎన్నికల నిర్వహణలో ప్రతిభ..**

**చండూరు జనవరి 26 (జనంసాక్షి):** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వందనపు శ్రీదేవికి అరుదైన గౌరవం దక్కింది. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణలో చూపిన ఉత్తమ పనితీరుకు గాను ఆమెకు 'నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు' లభించింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత కొంతకాలంగా చండూరు డివిజన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆర్డీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం విశేష కృషి చేసింది. ప్రధానంగా మూడు అంశాలలో ఆమె ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో మరియు కొత్త ఓటర్లను భారీగా నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో ఆమె చూపిన చొరవను ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మరియు ఇతర ఉన్నతాధికారుల రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని చేతుల మీదుగా ఆర్డీఓ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఉత్తమ ప్రతిభకు దక్కిన పురస్కారం



**దేవరకొండ, జనవరి 26 (జనంసాక్షి):** ఉత్తమ సేవలు అందిస్తేనే గుర్తిపు లభిస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపల్లి ప్రశాంత్ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రోత్సహించినందుకు, కొత్త ఓటర్ల నమోదు, సుగమమైన ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించినందుకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రశంసా పత్రన్ని ఆర్డీవో రమణ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ సోమవారం అందచేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడంలో, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచడంలో అంకితభావానికి, కృషికి ఎన్నికల సంఘం ఈ గుర్తింపు ద్వారా ఉత్తమ సేవలను అభినందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో దేవరకొం డ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాదవరెడ్డి, డిఏఓ అయూబ్, ఎస్ హెచ్ పి హరీష్ రెడ్డి, తదితరులు వున్నారు.

# మండల అభివృద్ధి అధికారికి ఉత్తమ అవార్డు

**అన్నపురెడ్డిపల్లి జనవరి 26 (జనంసాక్షి):** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో మహాలక్ష్మికి గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డులు బాధ్యతలను పెంచు తాయని అన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అవార్డు అందుకున్న విరికి ఈ సందర్భంగా మండలంలో కార్యదర్శులు సర్పంచులు కార్యదర్శి సిబ్బంది అభినందనలు తెలిపారు.





## సూర్యాపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ (జనంసాక్షి): ఉత్తమ తాహసిల్దార్ అవార్డు అందుకున్న హుజూర్ నగర్ తాహసిల్దార్ బండ కవిత..



పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ యందు స్థానిక సర్పంచ్ తూటిపల్లి సత్తెమ్మ నాగయ్య గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ, జనవరి 26 (జనంసాక్షి): భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలకు ఇచ్చిన తన సందేశంలో వివిధ శాఖల ద్వారా జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



భువనగిరి రూరల్ , జనవరి 26 (జనంసాక్షి): భువనగిరి మండల పరిధి లోని తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు . గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ర్యాక ల సంతోష శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు .



నల్లగొండ, జనవరి 26 (జనంసాక్షి): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.



భువనగిరి, జనవరి26(జనంసాక్షి): భువనగిరి పట్టణంలో స్థానిక కుమ్మరి వాడలో గల కుమ్మరి సంఘం కమిటీ హాల్ నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలను మంజూరు చేసి, భూమి పూజ చేయడం జరిగింది.



పెన్ పహాడ్, (జనంసాక్షి) : భారత దేశం స్వాతంత్ర్యం వచ్చిన, దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతనే ప్రజలందరూ స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నారని తహశీల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.



మేళ్లచెరువు (జనంసాక్షి): 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మేళ్లచెరువు మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు . మేళ్లచెరువు మండల కేంద్రంలో గల రెవెన్యూ కార్యాలయం, మ oడల పరిషత్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ నందు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు .



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలలో అలరించారు. గత ఐదు రోజుల నుండి పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు.



హుజూర్ నగర్, (జనంసాక్షి): వాసవి క్లబ్ , వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



హుజూర్ నగర్ రూరల్, జనవరి 26 (జనంసాక్షి): హుజూర్ నగర్ పట్ట ణ తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.



కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ పసు నూరి యుగేందర్ రెడ్డి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారివెంట ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం, కార్యాలయ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ పాషా, తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయంలో ఎమ్మార్వో దయానంద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్,, పోలీస స్టేషన్ లో ఎస్సై క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో



చండూరు మున్సిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగా యి. పల్లె నుండి మున్సిపాలిటీ వరకు ప్రతి వీధిలోనూ...జాతీయ జెండా రెపరెపలాడింది.

## ఘనంగా ముగిసిన మర్రిగూడ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1 టోర్నమెంట్

- యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి
- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం
- విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం
- సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్




**మర్రిగూడ, జనవరి 26 (జనంసాక్షి):** యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి 16 టీములు యరగండ్లపల్లిలో శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి మర్రిగూడ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1 ను నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద యరగండ్లపల్లి టీమ్ కు రూ.25,000, ద్వితీయ బహుమతి మర్రిగూడ టీమ్ కు రూ. 15,000, నగదు తో పాటు ట్రోఫీలను ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్స హించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల న్నారు.. కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు ,, ఆర్గనైజర్ లు , యువకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వైద్య అధికారిగా డాక్టర్ దీపక్



**మర్రిగూడ, జనవరి 26 (జనంసాక్షి):** మర్రిగూడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపక్ ఆస్పత్రిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డును అందుకున్నారు.జిల్లా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డు అందుకున్న డాక్టర్ దీపక్ మండల ప్రజలు, రాజకీయ నాయకులు,ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## ప్రమాదాల నివారణకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల చొరవ

ప్రమాదాల నివారణకే రేడియం స్టిక్కర్లు
సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో రవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్లు అంటించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఈ కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. రేడియం స్టిక్కర్ల వల్ల దూరం నుంచే వాహనాలను గుర్తించే వీలుంటుందని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.రేడియం స్టిక్కర్లు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారులు,ప్రధాన రహదారులపై రాత్రి వేళల్లో వాహనాలు నిలిపి ఉంచినప్పుడు వెనుక నుంచి వచ్చే వాహనాలకు అవి సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.ముఖ్యంగా లారీలు, ట్రాక్టర్లు, ఆటోల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు ఉండటం వల్ల వెనుక వచ్చే వాహనాల వెలుతురు పడగానే అవి కనబడతాయని, తద్వారా దూరం నుంచే అప్రమత్తం కావచ్చని వివరించారు.

## ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం

సీఐ చరమందరాజు




**హుజూర్‌నగర్, (జనంసాక్షి):** ఎముకలు, కీళ్ల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా దీర్ఘకాలిక నొప్పులు, శస్త్రచికిత్స అవసరాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని గాంధీ హాస్పిటల్ లో ఎముకలు, కీళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గాంధీ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ సికింద్రాబాద్ సంయుక్తంగా ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పలువురు పట్టణ ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ వారి ఫ్యామిలీ కార్డులను ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. కార్డు ద్వారా భవిష్యత్తులో వారికి మెడికవర్ హాస్పిటలలో వివిధ వైద్య సేవలను సులభంగా పొందే అవకాశం కల్పించబడిందని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఇలాంటి ఆర్థోపెడిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాల ను సంయుక్తంగా కొనసాగిస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు, సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యుడు డా.సతీష్ కుమార్, గాంధీ హాస్పిటల్ మేనేజర్ వల్లపుదాసు కృష్ణ, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడి విజన్ కంటి ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు అందించడం హర్షించదగ్గ విషయం

**తుంగతుర్తి జనవరి 26 (జనంసాక్షి):** మారుమూల ప్రాంతమైన తుంగతుర్తిలో మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం హర్షించదగ్గ విషయం మని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పాలవరపు సంతోష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మెడివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డులు, హెల్త్ కార్డులు కలవారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, ఈ మేరకు అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్స నిమిత్తము హైదరాబాద్కు తీసుకువెళ్లారు, ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం కార్యదర్శి పులుసు పుల్లయ్య, కోశాధికారి దుగ్యాల మాధవరావు, మాజీ అధ్యక్షులు కాసం మల్లయ్య, నాయకులు మూల సుధాకర్ రెడ్డి, మెడివిజన్ కంటి ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఇందిరాల రామకృష్ణ



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఇందిరాల రామకృష్ణ అందిస్తున్న సేవలను గుర్తించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కేంద్రాల అమలులోను డెంగ్యూ, టీబీ, లెప్రసీ , ఆరోగ్య విద్య కార్యక్రమాల్లోనూ రామకృష్ణ సేవలు ప్రశంసించదగినవన్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న రామకృష్ణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ , పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపల్ వాటర్ సప్లయర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ డీఈ సత్యారావు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సీహెచ్. హన్మంత రెడ్డి, డీఈ సత్యారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యత, సోదరభావమనే ఆదర్శాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఆ సంఘం అధ్యక్షులు సయ్యద్ సమ్మి, ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు, కోశాధికారి పతాని శ్రీను, నాగమణి, దుర్గమ్మ, సంధ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హల్‌చల్ రంగా ఫిర్ ఆగయా..!



బొగ్గుట్టకు బిల్డప్పుల ఖాకీ..

- ఆయనో సినిమాటిక్ పోలీస్
- మొదట్లో సిన్సియర్.. తర్వాత పైసలిస్తే ఆల్ క్లియర్

*అతను పేరుకే ఖాకీ. అతని వ్యవహారం అంతా లూటీ. దోచుకునే నాల్గవ సింహంగా అతనికి పేరుంది. సామాన్యుడికి దూరంగా అప్రజాస్వామికులకు దగ్గరగా ఉండటం అతని నైజం..! బొగ్గుట్టకు మసి పూయడానికి వచ్చిన ఖాకీపై ప్రత్యేక కథనమిదీ..!!*

**ఖమ్మం (జనంసాక్షి)**

అతను సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించడం మొదలుపెట్టాడు. నాటి నుంచి నేటివరకు అతని తీరు వివాదాస్పదం. ఒకరిద్దరితో అంట కాగటం, అందిన కాడికి దండుకోవడమే ప్రధాన వృత్తిగా మార్చుకున్నాడు. పాల్వంచలో సస్పెండ్ అయ్యాడు. తర్వాతి కాలంలో తాను ఉంటున్న ఇంటికి షోకాజ్ నోటీసులు అంటించుకునే దుస్థితిని కల్పించుకున్నాడు. ప్రతిరోజూ అతనికి కాసులు కురిపించే వ్యవహారాలు, వ్యక్తులు కావాల్సి ఉంటుంది. కులం పేరు జపిస్తూ అందులో సంపన్న వర్గాలకు మాత్రమే సేవలందిస్తూ ఖాకీ వృత్తికే కలంకం తీసుకొచ్చే గుణం అతనిది. ఖమ్మం త్రీ టౌన్‌లో, ఖమ్మం టూ టౌన్‌లో విధులు నిర్వర్తించిన సమయంలో అతని వివాదాస్పద తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అతని గురించి తెలిసిన ఖాకీ ఉన్నతాధికారులు, నేతలు పోస్టింగ్ నిర్వహించడానికి అవకాశం కల్పించలేదు. రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వైరా ఏసీపీని బదిలీ చేయించి రావాలని అనుకున్నాడు. కానీ, పడ్డ శ్రమ వృధా అయింది. దాంతో వైరాకు రాకుండా ముఖం చాటేశాడు. ఆ తర్వాత ఎవరోకరి భజన చేసి చివరికి బొగ్గుట్టను బద్నాం చేసి అధికార పార్టీకి తలనొప్పులు తెచ్చి పెట్టడం కోసం సిద్ధపడ్డాడు. వరంగల్‌లో పోస్టింగ్ ఇచ్చిన కొన్ని రోజులకే పక్కన పెట్టేసారు. ఎక్కడ పోస్టింగ్ పొందినా అక్కడ కొత్త వివాదాలకు కారణం అవ్వడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజలకు కాకుండా పైరవీకారుల వద్ద పతారా పంచుకొని వారి వద్ద నుంచి వసూలు చేయడంతో పాటు స్టేషన్లలో ఉన్న కింది స్థాయి సిబ్బందికి దోచేయ్యడం అలవాటు చేసి వారి వృత్తిలోకి చీకటి రోజులను ఆహ్వానిస్తాడు. ఇతను పనిచేసిన చోట ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం ఖాయం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే తీరు ఇతని సొంతం. కింది నుంచి పైస్థాయి అధికారుల వరకు కరప్షన్ అనే మహమ్మారిని వ్యాప్తి చేస్తాడు. దాంతో సామాన్య ప్రజానీకం ఇబ్బందులు పడి ప్రభుత్వం పట్ల చీదరించుకునే స్థాయికి చేరుకుంటారు. మీడియాలో ఒకరిద్దరు ఇతని భజన పరులుంటారు. ఏదైనా వారితో జరగాల్సిందే. వారే స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా ఫోజులు కొట్టడం అనేది అనేక మందికి అనుభవం ఉంది. గతంలో అతని తీరు వల్ల ప్రజలు బేజారైయ్యారు.

ఖమ్మంలో సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ విధులు నిర్వర్తిస్తుంటే అతన్ని డిస్టర్బ్ చేయాలని చూసాడు. ఓ మంత్రిని కలిస్తే ముఖంపై కాదనలేక కార్పోరేషన్ ఎన్నికల తర్వాత చూద్దాం అని మాట దాటేసినట్లు సమాచారం. ఎక్కడైనా హాయిగా బాధ్యతల్లో ఉన్న అధికారులను డిస్టర్బ్ చేయడం అతనికి మొదటి నుంచి హ్యాబిట్. మొదటిలో సిన్సీయర్, సీనియర్ అని బిల్డప్పులు కొట్టడం, ఆ తర్వాత అతని నిజ స్వరూపం బయటపెట్టడం సర్వసాధారణమైన విషయం. ఏదున్నా అధికార పార్టీకి అన్యాయం చేయడం అతనికి అలవాటైన విషయమనే సంగతిని పాలకులు మరవకూడదు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** ఖమ్మం పట్టణ పరిధిలోని మున్నూరు కాపు ట్రస్ట్ భవన్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మున్నూరు కాపు ట్రస్ట్ లో ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ చైర్మన్ మేకల భిక్షమయ్య, కార్యదర్శి కనిశెట్టి నరసయ్య , రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర మున్నూరు కాపు ట్రస్టు ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ట్రస్ట్ సభ్యులు గట్టు మోహన్ రావు , మూలగండ్ల శ్రీహరి, మున్నూరు కాపు ట్రస్ట్ నాయకులు దేవి శెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రబోలు బ్రహ్మం, గొట్టం శ్రీనివాసరావు, గుండపనేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం,వజినేపల్లి గ్రామంలో జల విద్యుత్ కేంద్రం తెలంగాణ నెంబర్ వన్ రైజింగ్ నినాదంలో..

## పవిత్ర మక్కాలో ఉమ్రా యాత్రతో.. ఇహ, పరలోకాలలో పుణ్యప్రాప్తి

**ఖమ్మం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ అధినేత హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ వెల్లడి**



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** పవిత్ర మక్కాలో ఉమ్రా యాత్ర చేయడం ద్వారా ఇహ, పర లోకాలలో పుణ్యప్రాప్తి లభిస్తుందని ఖమ్మం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ అధినేత హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ వెల్లడించారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నుంచి ముస్లిం సోదర సోదరీమణులు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకుని విమాన ప్రయాణం ద్వారా సౌదీ అరేబియా చేరుకుంటారని ఆయన అన్నారు. ఉమ్రా యాత్ర ద్వారా మక్కాను సందర్శించడం పుణ్యఫలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తాను సూచించిన విధి విధానాలను యాత్రికులు తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. మక్కా లో ఉమ్రా యాత్రికులు ఆయా ప్రదేశాల పవిత్రతను కాపాడుతూ ఇస్లాం విధి విధానాలను అనుసరిస్తూ .... మన దేశం, మన రాష్ట్రం, ప్రపంచ మానవాళి కోసం ప్రత్యేక నమాజులు చేయాలని కూడా కోరారు. 8 సంవత్సరాల నుంచి తమ సర్వీసెస్ యాత్రికుల పర్యటన కు సేవా దృక్పథంతో తక్కువ ధరలో ఏర్పాట్లు చేస్తుందన్నారు. తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ సర్వీసెస్ ఉమ్రా , హజ్ యాత్రలకు ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈమేరకు ఉమ్రా సందర్శకులకు ఆయన శుభాకాంక్షలు ప్రకటించారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఖమ్మం ప్రెస్‌క్లబ్ గణతంత్ర దినోత్సవంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**




**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుబాటి మాధవరావు అధ్యక్షతన టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం తో పాటు రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం సందిగ్ధావస్థలో పడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సార్వభౌమాధికారం, సామ్యవాద, లౌకికతత్వాలు లోపిస్తున్నాయన్నారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన స్వాతంత్రానికి సార్ధకత చేకూర్చాలనే సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. భావి భారత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూపొందించిన రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పూనుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారిగా ఉపేందర్ ను ప్రకటించారు. గణతంత్ర వేడుకల్లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధు శ్రీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ రాజేంద్రమూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి నూకల రామచంద్రమూర్తి, టీబీజేఏ కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు గణేష్, ఫయాజ్, అర్షద్, నాయకులు గోపీ, కిరణ్, షకీల్, వీసారపు అంజయ్య, కోటి శివారెడ్డి, నాగేశ్వరరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పెనుబల్లి మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెనుబల్లి, జనవరి26 (జనంసాక్షి )**

పెనుబల్లి మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలల్లో, పాఠశాలలు,కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ,తాసిల్దార్ కార్యాలయంలో వీరబద్ర నాయక్, వి ఎం బంజర్ పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ కె వేంకటేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. పెనుబల్లి ఎస్సీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక నాయకులు కోటగిరి సుధాకర్ బాబు స్థానిక సర్పంచ్ బాణో త్ పాపతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి జనవరి 26 ( జనం సాక్షి )**

అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా సోమవారం 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల పోలీస్ స్టేషన్ నందు ఏ ఎస్ఐ ప్రసాద్, ఎమ్మార్వో ఆఫీస్ నందు తాసిల్దార్ ప్రతాప్, ఎంపీడీవో ఆఫీస్ నందు అబివృద్ధి అదికారి మహాలక్ష్మి, బాయ్స్ కళాశాల నందు ప్రిన్సిపాల్ ఎస్ కే బురాన్, ఎంఈఓ ఆఫీస్ నందు విద్యాశాఖ అదికారి ఆనంద్ ఉండేటి మువ్వన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం 77వ గణతంత్ర దినోత్సవం ప్రతేకత ప్రముక్యాత గురించి తెలియజేశారు.









# పేరువంచలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కల్లూరు జనవరి 26 (జనంసాక్షి)..**

కల్లూరు మండల పరిధిలోని పేరు వంచ గ్రామపంచాయతీలో నూతనంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన కిసర నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సోమవారం అత్యంత కోలాహలంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం అదే మన భారత దేశ ఔన్నత్యం అన్నారు.భారత పౌరులుగా ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ద్యేయంగా నడుచుకోవాలని తెలిపారు తదుపరి గ్రామ సభ నిర్వహించడం జరిగింది.. తరువాత భగత్ సింగ్, భారత్ మాత విగ్రహాలకి పూల మాల వేసి, సిపిఎస్ ,, జడ్పీ హైస్కూలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి







అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్, సెక్రటరీ రాజు, వార్డు మెంబెర్స్,అంగన్వాడీ సిబ్బంది, ఆశవర్కర్స్, గ్రామదీపిక, గ్రామప్రజలు, ఉపాధ్యాయులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ పాల్స్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం..

**భద్రాచలం జనవరి 26 (జనంసాక్షి)**

భద్రాచలం సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అబ్రహం ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ కే రాధ మంజరి పాల్గొని ఈ 77వ గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతైనా 150 సంవత్సరాల వందేమాతరం గీతం సంబరాన్ని అందరూ ఆలకించారు. అనంతరం పాట, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎందరో త్యాగాధనుల ఫలితం స్వాతంత్రం, గణతంత్రం ప్రతి ఒక్కరూ సర్వసత్తాక శక్తిగా ఎదిగేలా తద్వారా దేశాన్ని అదే స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడమే గణతంత్ర దినోత్సవమని, విద్యార్థులకు, తల్లితండ్రులకు తెలియజేసి గణతంత్ర దినోత్సవ హార్ధిక శు భాకాంక్షలు అందించారు. అనంతరం విద్యార్థులు త్యాగధనుల జీవితాలను ప్రతిభింబించేలా దేశభక్తి గీతాలను సాంస్కృతిక నృత్య ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు ఎస్ రాజేష్, డాక్టర్ కే అలీనా శాంతి లు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నాంపల్లి మండలం (జనం సాక్షి )**

మల్లపురాజు పల్లి గ్రామపంచాయతీ ఆవరణం జాతీయ జెండా నీ ఎగరవేశారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకు గ్యాస్ స్టవ్,సిలిండర్ ని సొంత ఖర్చులతో ఇచ్చిన సర్పంచ్ మణిమాల గణతంత్ర దినోత్సవ సందర్భంగా మల్లపూరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మరియు అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం పాల్గొన్నారు. తదనంతరం స్కూల్ యాజమాన్యం కోరక మేరకు విద్యార్థులకి మధ్యాహ్నం సమయం భోజనం వండడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని గ్యాస్ పొయ్యి, సిలెండర్ ఇవ్వడం జరిగింది, మరియు విద్యార్థులకి బహుమతులు అందజేసిన సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం, ఉపసర్పంచ్ గజ్జెల యాదగిరి రెడ్డి ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి పాఠశాల యాజమాన్యం నుండి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పాలకవర్గం ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్. జి. ఎమ్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు పంపిణి

సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రం లో 77 వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్. జి. ఎమ్. ఫౌండేషన్ అధ్యక్షులు, షేక్, సలీమ్, ఉపాధ్యక్షులు, గోళ్ళ సంగయ్య, అధ్యక్షతన హై స్కూల్ నందు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి, విద్యార్థినిలకు పరిక్షా, ప్యాడ్స్, పెన్నులు మేళ్లచెర్వు ఎస్. ఐ. పరమేష్ చేతులు మీదుగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో హై స్కూల్ హెడ్ మాస్టర్, వెంకట్ రెడ్డి ఎంఈఓ ఫౌండేషన్ సభ్యులు పి. కోటేశ్వరరావు, షేక్, జానీ, షేక్, మైముదా, రుద్రగాని శ్రీను,పాల్గొన్నారు.



# టేకులపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**టేకులపల్లి,జనవరి 26(జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను టేకులపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ రాజకీయ పార్టీల గద్దెలపై, పంచాయతీ కార్యాలయాలలో, గ్రామ గ్రామాన సోమవారం మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్ వీరభద్రం, టేకులపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ , ఎంపీడీవో కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో, పాఠశాలలలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర సమరయోధుల మహానుభావుల గురించి కొనియాడారు. మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు. పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.



# చిరు వ్యాపారులను ప్రోత్సహించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాలామంది ప్రాణ త్యాగం చేశారని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవన్ వద్ద జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ప్రజలు పండుగ సమయంలో చిన్న చిన్న వ్యాపారులను ప్రోత్సహించాలని కోరారు. చిరు వ్యాపారుల వద్ద వస్త్రాలను కొనుగోలు చేయాలని, తద్వారా అనేక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గందూరి శంకర్, ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరికొండ ప్రదీప్, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్,గుంటి మధుసూదన్, పిఆర్ఓ పాపని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 28న బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పినపాక మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డుల జల్లు

**పినపాక, జనవరి 26(జనం సాక్షి):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు ఉత్తమ సేవలకుగాను అవార్డులు అందుకున్నారు.పినపాక మండలంలోపినపాక ఎంపీడీఓ సంకీర్త్ ఉత్తమ ఎంపీడీఓగా, తాసిల్దార్ కార్యాలయం నుండి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ నరేష్, ధరణి కంప్యూటర్ ఆపరేటర్అఖిల్, ఈ.బయ్యారం గ్రామంలో 69వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు పీడీ వీరన్నకు ప్రశంసా పత్రం లభించింది. అదే విధంగా, ఈ.బయ్యారం సబ్‌స్టేషన్‌లో ఏఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ మురళీకృష్ణకు విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలకుగాను ప్రశంసా పత్రం అందజేశారు.వ్యవసాయ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు జానంపేట ఏఈఓ నాగేశ్వరరావుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. అలాగే, ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సారయ్యకు 2025 సంవత్సరానికి గణతంత్ర దినోత్సవ ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. వీరందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రశంస పత్రాలు అందజేశారు.

# మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్ జనవరి 26 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో జమలా రెడ్డి, పోలీస్ స్టేషన్ ఎస్ఐ మేడ ప్రసాద్, పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచులు, మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జెండా ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ కార్యాలయం, మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి శంకర్, మోరంపల్లి బంజర పశువైద్యశాలలో వైద్యాధికారి, బిజెపీ కార్యాలయంలో ఏపిఎం హేమంతిని లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనకు నేతృత్వం వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చెబుతూ ఆయన పేదరికం, చదువు, ఆయన పొందిన డిగ్రీలు, త్యాగశీలత గురించి కొనియాడారు. స్వాతంత్ర్యం తెచ్చిన మహనుభావుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక న్యూ సెంచరీ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల నందు జాతీయ సమైక్యత నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ఈర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో పలువురు విద్యార్థులు, జాతీయ నాయకులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. శాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ గోడపత్తి రాంబాబు తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం పదో తరగతి పాఠశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థిలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శాంతి విద్యానికేతన్ స్కూల్లో చైర్మన్ పరాంకుశం సునీత జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంద నాగరాజు, ఎస్ ఐ మేడా ప్రసాద్, ఏపివో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ వీర్రాజు, జిపిఓ లు, ఉపసర్పంచులు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, మహిళ నాయకురాలు బర్ల నాగమణి, ప్రింటిమీడియా అధ్యక్షులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుద్దేటి ప్రవీణ్ కుమార్, సభ్యులు శ్రీనివాసచారి, రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మాజీ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

